క్లుప్తంగా

జ్యూట్ బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కూరగాయల మార్కెట్లో జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. వినియోగదారులకు పర్యావరణపై అవగాహన కల్పిస్తూ 100 బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాసరావు, దుర్గా నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, డీసీపీ రావు, విశ్వేశ్వరరావు, వెంకయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

కామేపల్లి: మండలంలోని పండితాపురానికి చెందిన బాదావత్ నాగరాజు–కవిత దంపతుల కుమారుడు జయరిషినాయక్ ఇటీవల ప్రమదవశాత్తు నీటిసంపులో పడి మృతిచెందిన విషయం తెలుసుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబుయాదవ్, నాయకులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కందాళ..



పరామర్శిస్తున్న ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ముజ్జుగూడెం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో పర్యటించి ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్లు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, నాయకులు మరికంటి రేణుబాబు, షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యలమంద, మాదాసు ఆదాం, సిద్ధయ్య, కుక్కల సామేల్, అనగాని నరసింహారావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరన్న నాయకులు దేవేందర్‌రెడ్డి, ఆర్మి రవి, మంచానాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ఖమ్మంఅర్బన్: నగరంలోని ధంసలాపురం కొత్తూరులో ఒక వృద్ధుడు అదృశ్యం అయినట్లు కుటుంబసభ్యులు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుపై ఖమ్మంఅర్బన్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... కొణిజర్లకు చెందిన జానికిరామయ్య కొత్తూరులో ఉంటున్న కుమార్తె ఇంటికి వచ్చాడు. శనివారం ఇంటి నుంచి బయటకు వచ్చిన వృద్ధుడు కనపడం లేదని ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కింగ్‌డమ్
వినోద	మహా అవతార్ నర్సింహా
సాయిరాం	బకాసుర రెస్టారెంట్
ఆదిత్య	సు ఫ్రం సో
శ్రీనివాస	అతడు, సయారా(హిందీ)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	48	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	66		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	140		20
బీర	26	తోటకూర	4
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	66		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		25
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	40		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

ఆ.. మూడు చెరువులకు మహర్దశ

ఖానాపురం, వెలుగుమట్ల, ధంసలాపురం చెరువుల అభివృద్ధికి అడుగులు

- లకారం తర్వాత మరో అడుగు
- రూ.30 కోట్లతో సుందరీకరణ



గుర్రపుడెక్కతో నిండిన ధంసలాపురం చెరువు

ఖమ్మం అర్బన్: ఖమ్మం నగరానికి పర్యాటక దృక్పథంతో సరికొత్త రూపు అందించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఇప్పటికే నగరంలోని లకారం చెరువును ట్యాంక్‌బండ్ అభివృద్ధి చేసి ప్రజల వినోదానికి, పర్యాటక ఆకర్షణకు కేంద్రంగా తీర్చిదిద్దిన ప్రభుత్వం ఇప్పుడు అదే ఆదర్శంగా మరిన్ని చెరువుల అభివృద్ధికి పూనుకుంది. ఈ దిశగా నగరంలోని మూడు ప్రధాన చెరువులు ఖానాపురం, వెలుగుమట్ల (గొల్లగూడెం), ధంసలాపురం (కొత్తగూడెం) చెరువులు ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చెందనున్నాయి. ఒక్కో చెరువుకు సుమారుగా రూ.10 కోట్ల అంచనాలతో మూడు చెరువులను సుమారు రూ.30 కోట్ల పైగా అంచనాలతో జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

చెరువుల విస్తీర్ణం ఇలా..

ఖానాపురం చెరువు- 98 ఎకరాలు, వెలుగుమట్ల చెరువు - 176 ఎకరాలు, ధంసలాపురం చెరువు-124 ఎకరాల విస్తీరణతో ఉన్నాయి. వాటిలో కొంత భాగం అక్కడక్కడ ఆక్రమణలు జరిగినప్పటికీ ఇక ఉన్న చెరువులైనా ఆక్రమణలకు గురికాకుండా ఆహ్లాదకరాన్ని ఆయా ప్రాంతాల్లోని నివాసులకు అందించేందుకు దోహదపడనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు, ఈ అభివృద్ధి ప్రాజెక్ట్‌కు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. లకారం ట్యాంక్‌బండ్ విజయవంతమైన తరహాను అనుసరించి, నగర ప్రజలకు మరింత హాయిగా, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లనున్నారు.

పర్యాటక కేంద్రాలుగా..

అభివృద్ధి పనుల్లో భాగంగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్లు, ఓపెన్‌జిమ్‌లు, ఆరోగ్య మార్గాలు ఏర్పాటు చేస్తారు. వాగులపై వంతెనలు, అలుగుల మరమ్మతులు, సురక్షిత ఫెన్సింగ్ చేస్తారు. చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగింపు, బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక స్థలాలు, బహిరంగ కళామందిరాల ఏర్పాటు చేయనున్నారు. చెరువులోకి వరద నీరు నియంత్రించేందుకు సాంకేతిక నిర్మాణాలు. చెరువు భూములపై ఆక్రమణలను నివారించే చర్యలు చేపట్టబోతున్నారు. ఈ మూడు చెరువులను అభివృద్ధి చేసి నగరానికి మరిన్ని ఆకర్షణీయ కేంద్రాలను అందించాలన్నదే లక్ష్యమని వారు స్పష్టం చేస్తున్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ఇవి నగర ప్రజలకు విశ్రాంతి, వినోదానికి మారు మోగే ప్రదేశాలుగా మారనున్నాయి. వీటితోపాటు పాలేరు నియోజకవర్గం పరిధి అయినప్పటికీ నగరంలో విలీనమయి ఉన్న మల్లెమడుగు చెరువును సైతం అభివృద్ధి పరిచేందుకు సైతం అంచనాలు తయారు చేయనున్నట్లు తెలిసింది.

ఎప్పటి నుంచో అంటున్నారు



చెరువు అభివృద్ధి పరుస్తున్నాం అంటున్నారు కాని ఇంతవరకు చేపట్టలేదు. ఇప్పటికైనా తమ చెరువు అభివృద్ధి చేస్తే విలీన గ్రామాల పరిధిలో సైతం ఆహ్లాదం అందించినట్లు అవుతుంది. తమ గ్రామాల ప్రజలు ప్రకృతి పరంగా సేద తీరే అవకాశం కలుగుతుంది...

– యర్రబోయిన గోవిందరావు, కొత్తగూడెం వాసి

వెంటనే పనులు ప్రారంభించాలి



గ్రామీణ ప్రజలకు పర్యాటక పరంగా వనరులు, వసతులు కల్పించేలా ఉన్న వనరులైన చెరువులను అభివృద్ధి పరచడం మంచి పరిణామం. వెంటనే నిధులు ఇచ్చి ఒక వైపు ఆక్రమణల నుంచి కాపాడటంతోపాటు, అభివృద్ధితో మేలు జరుగుతుంది..

– చేతుల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్

రానున్న రోజుల్లో పర్యాటక హబ్‌గా..



చెరువులు అభివృద్ధితో మంత్రి తుమ్మల చొరవతో చుట్టూ పక్కల ఉన్న నాలుగు డివిజన్ల ప్రజలకు మంచి కార్యక్రమం రాబోతుంది. రానున్న రోజుల్లో ఈ చెరువులు అదే స్థాయిలో అభివృద్ధి జరిగితే ఈప్రాంతం ఒక పర్యాటక హబ్‌గా మారుతుంది.

– రావూరి కరుణ, కార్పొరేటర్ 15వ డివిజన్

కిటకిటలాడిన బస్టాండ్

ఖమ్మంమయూరిసెంటర్: రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ నుంచి ఉమ్మడి జిల్లాలోని సొంత గ్రామాలకు వచ్చిన వారు మహానగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. రెండు రోజుల సెలవుల అనంతరం ఆదివారం ప్రయాణికులు తిరుగు ప్రయాణం కావడంతో ఖమ్మం కొత్త బస్టాండ్ కిటకిటలాడింది. మధ్యాహ్నం నుండి ప్రయణికుల సంఖ్య పెరగడంతో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు డిపోల నుండి స్పేర్ బస్సులను ఖమ్మంకు రప్పించారు. ఖమ్మం నుండి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సుల ద్వారా ప్రయాణికులను తరలించారు. ఈ మేరకు రీజినల్ మేనేజర్ ఏ.సరిరామ్ ఖమ్మం కొత్త బస్టాండ్‌లో ఉండి ప్రయాణికుల రద్దీని పర్యవేక్షిస్తూ ఏప్పటికప్పుడు బస్సులను ఏర్పాటు చేశారు.





కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ..

దాడులకు బీజేపీ మద్దతు సిగ్గుచేటు



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు బీజేపీ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవనంలో ఏర్పాట చేసిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, జి.మస్తాన్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ అధ్యక్షులు సుధాకర్, లక్ష్మణ్, ఎం.సురేష్ మాట్లాడుతూ... గాజాపై జరుగుతున్న మారణఖాండని ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుందని, లక్షలాది మంది ప్రజలు ఈ దాడులను నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు చేస్తున్నారన్నారు. అందరూ ప్రపంచ శాంతిని కోరుతుంటే మతతత్వ బీజేపీ–ఆర్ఎస్ఎస్ విమర్శలు చేయడం ఆక్షేపనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి లక్ష్మణ్, శివనాయక్, మనోజ్, గోపి, యశ్వంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న శివరాజ్

ఖమ్మం మామిళ్లగూడెం: రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇన్‌చార్జి మేకతోటి పుల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన నగరంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న బహుజనులు ఏకమై జిల్లాను ఆధిపత్య వర్గాల నుంచి విముక్తి కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అడ్వకేట్ వేల్పుల రామయ్యను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు దారేల్లి రమేష్, కె.నాగరాజు, నాయకులు రమేష్ యాదవ్, కోటయ్య, శంకర్, అర్జున్‌రావు, రామకృష్ణ యాదవ్, నరసింహారావు, రాంబాబు నాయక్, బొగ లలిత, బంక వీరభద్రం, హతీరం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రావెళ్ల భవన్‌లో ఆదివారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడ మందులను రూ. 100 లకు అందించారు. అనంతరం శిబిరానికి వచ్చిన వారికి వ్యాపారి మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏటుకూరి రామారావు, కె.వీరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, మల్లిఖార్జున్, నాగేశ్వరరావు, సైదారావు, మంకెనపల్లి నరసింహారావు, గ్రామీణ వైద్యులు బండి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి

నేలకొండపల్లి: బీసీ 42 శాతం రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి కేవీ.రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముస్లింల పేరు చెప్పి ఇతరులను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమన్నారు. నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, రచ్చా నరసింహారావు, బెల్లం లక్ష్మి, బలుసు ప్రమీలా, కోటేశ్వరరావు, మైముదు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగా తీజ్..

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో తీజ్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బంజారా సంస్కృతీ సంప్రదాయాలతో యువతులు గోధుములను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమ్మిదవ రోజు చెరువులో నిమజ్జనం చేయించడం ఈ పండుగ ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి. సురేష్. కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం అర్బన్: నగరంలోని బాలపేట తండాలో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సురేష్, వీరన్న తదితరులు పాల్గొని తీజ్ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం వారు గిరిజనులతో కలిసి నృత్యాలు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.



ఖమ్మం సహకారనగర్: గోధుమ బుట్టలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని 8వ డివిజన్ పరిధిలోని బాలపేట గ్రామంలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్: తీజ్ వేడుకల్లో నాయకులు



ఖమ్మం అర్బన్: బాలపేట తండాలో..

వైభవంగా శ్రావణమాస బోనాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 57వ డివిజన్ వడ్డెర కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులందరూ పెద్దఎత్తున బోనాలు ఎత్తుకుని అమ్మవారి మొక్కులు చెల్లించారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ కూరాకుల వలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కాల్వొడ్డు బొక్కల గడ్డ రేణుక ఎల్లమ్మ తల్లి పూజారి ఉప్పుసాయి ఆధ్వర్యంలో వైభవంగా బోనాల జాతరను నిర్వహించారు. భక్తులు డప్పుచప్పుళ్ల నృత్యాలతో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు చెల్లించారు.

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: నగరంలోని పలు గ్రామాల్లో రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ముత్యాలమ్మ జాతరను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇందిరానగర్, చైతన్యనగర్, మధురనగర్, అల్లిపురం, కొత్తగూడెం, యుపిహెచ్ కాలనీతో పాటు టేకులపల్లి ప్రాంతాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. చిమ్మపూడి రఘునాథపాలెం వేపకుంట్ల మంచుకొండ బూడిదంపాడు గ్రామాల్లో అమ్మవారికి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. చైతన్యనగర్‌లోని మైసమ్మ గుడి వద్ద, టేకులపల్లిలోని బొడ్రాయి వద్ద భక్తులు గంగిరెద్దులు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారిని పూజించారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ఖమ్మం మామిళ్లగూడెం: సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక నరసింహస్వామి గుట్ట ప్రజలు బోనాలు అంగరంగ వైభవంగా మహిళలు కోలాహలంతో నృత్యాలు చేస్తూ ఖమ్మం నరసింహస్వామి గుడి దగ్గర నుంచి జెడ్పీ సెంటర్ లో ఉన్న ముత్యాలమ్మ తల్లి గుడి వరకు భారీ ప్రదర్శన చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివరెడ్డి, 52 డివిజన్ ఇన్‌చార్జి సీహెచ్ దుర్గానాథ్, గోనె కళావతి, రమణ, శోభ రాణి, లక్ష్మీ, మాధవ్, నిర్మల పాల్గొన్నారు.

గంగపుత్ర, బెస్త సంఘం ఆధ్వర్యంలో..

మున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయంలో ప్రతీ ఏటా నిర్వహించే విధంగా గంగపుత్ర, బెస్త సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. డప్పులతో పోతురాజుల విన్యాసాలతో మహిళలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని సామూహికంగా ఆలయానికి చేరుకొని చీర సారెలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అధ్యక్షులు కన్నం రమేష్, కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కన్నం వైష్ణవి, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు వంగాల వెంకట్, సింగం అంజయ్య, జూబ్లీ పుర ,సారధి నగర్ సంఘం కోశాధికారి సోమనబోయిన కుమార్, నాయకులు చేతి శ్రీనివాస్, అంబటి రఘుబాబు, బలరాంశంకర్, పిల్లి ఐలేష్, అంబటి నవీన్, నరసింహారావు, కన్నం సందీప్, మైస కుమారస్వామి, పూజారి రాజు, నరేందర్ ఉన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: 57వ డివిజన్‌లో..

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు, రాజారం, ఎదుళ్లచెరువు, దమ్మాయిగూడెం, బందంపల్లి తదితర గ్రామాలలో బోనాల ఉత్సవాలు నిర్వహించారు.

కామేపల్లి: మండల వ్యాప్తంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గ్రామ దేవతలకు వద్దకు చేరుకొని పూజలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: గంగపుత్ర బెస్త సంఘం ఆధ్వర్యంలో..



ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: చిమ్మపుడిలో..



ఖమ్మంగాంధీచౌక్: బోనాలతో నృత్యం..



కామేపల్లిలో..



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో..

దడపుట్టిస్తున్న గ్రామసింహాలు..

- బయటకు వెళ్లాలంటే వణికిపోతున్న ప్రజలు
- నియంత్రించాలని వేడుకోలు



మండలకేంద్రంలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు



బైక్ వెంటపడుతున్న కుక్కలు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో గ్రామ సింహాలు (కుక్కలు) ప్రజలను వణికిస్తున్నాయి. ఏ వీధిలో చూసినా కుక్కలు పరుగులు పెట్టిస్తున్నాయి. మండలకేంద్రమైన నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రధాన సెంటర్‌లో గుంపుగా వెళ్లి దాడులు చేస్తున్నాయి. కుక్కలను చూసి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే గజగజ వణికిపోతున్నారు. బైకులపై వెళ్తుంటే వెంటబడుతుంటే కిందపడతున్న ఘటనలు ఉన్నాయి. కుక్కల బెడదను నివారించాలని స్థానికులతో పాటు మండల కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడు లేడని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నుంచి కాపాడాలని, వాటిని నియంత్రిచాలని కోరుతున్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్.ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎస్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957